ఎంత చీకటి కాల్చెనో ఇంత చల్లని తారక

ఎంత వెలుగును పంచెనో ఇంత సన్నని దీపిక

కాలమేమో బరువు బరువు కంటికేమో నిదుర కరువు

ఎంత చేదును మింగెనో ఇంత తీయని కోరిక

సూది పోట్లకు గుండె సాచి బాధలను భాష్యాలు వ్రాసి

ఎంత కీర్తిని మోసెనో ఇంత మెత్తని మాలిక

కాంక్షలేమో కదలిపోగా ఆంక్షలెన్నో ఎదురు రాగా

ఎంత ఓర్పు వహించెనో ఇంత తీరని వేడుక

మంచు దాడులు జరుగుతున్నా మండుటెండలు రగులుతున్నా

ఎంత మట్టిని పీల్చెనో ఇంత పచ్చని వాటిక

యేరు దాటితే ఎవరు వారే ఏమి లోకం ఓ సినారే

ఎంత నటన భరించెనో ఇంత పల్చని జీవిక

www.telugulyrics.org



Contributed By: Bharathi Kode